APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | ఆదివారం 18 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 109 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్రచర్యలు



- స్థానిక ఎన్నికల నామినేషన్ల తొలిరోజు చోటుచేసుకున్న పలు హింసాత్మక ఘటనల్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం
- రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్‌చంద్ర పునేఠా
- నామినేషన్ల రోజు జరిగిన ఘటనలపై రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయని వెల్లడించారు.
- రాష్ట్రంలో శాంతిభద్రతలపై రాజకీయపార్టీల నేతలు ఫిర్యాదు
- 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు చేయకూడదు

**అమరావతి**

స్థానిక ఎన్నికల నామినేషన్ల తొలిరోజు చోటు చేసుకున్న పలు హింసాత్మక ఘటనల్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్‌చంద్ర పునేఠా తెలిపారు. నామినేషన్ల రోజు జరిగిన పలు ఘటనలపై రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయని వెల్లడించారు. మీడియా సమావేశంలో మాట్లాడిన రాజుజ అనిల్‌చంద్ర పునేఠా, సమస్యాత్మత ప్రాంతాల్లో మరింత పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని

- మిగతా3లో



## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు
- మస్తుంగ్ జిల్లాలో గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పాక్ సైన్యం

## నామినేషన్ల వేడి.. రెండో రోజూ భగ్గుమన్న ఘర్షణలు

- గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు
- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పలు జిల్లాల్లో రెండో రోజూ టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణలు
- వివిధ ప్రాంతాల్లో ఘటనల దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు.
- టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణలు
- రాయచోటిలో మరోసారి ఉద్రిక్తత



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పలు జిల్లాల్లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. నామినేషన్ కేంద్రాల వద్ద అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. 2021లో దౌర్జన్యాలతో ఏకగ్రీవాలు చేసుకున్న తరహాలోనే ఇప్పుడూ వైఎస్సార్సీపీ అనుసరిస్తున్న విధానాలు ఘర్షణలకు దారితీస్తున్నాయి. పుంగనూరు, తిరుపతి, ధర్మవరం, రాయచోటిలో నామినేషన్ల తొలిరోజు జరిగిన ఘటనలు వైఎస్సార్సీపీ దౌర్జన్యకాండకు అద్దం పడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలిరోజే వైఎస్సార్సీపీ అరాచకపర్వం మొదలైంది. 2021 ఎన్నికల తరహాలోనే అలజడులు సృష్టించి నామినేషన్లు వేసేందుకు వచ్చేవారిని భయపెట్టి అడ్డుకోవాలనే పంథానే అమలు చేయాలని ఆ పార్టీ నిర్ణయించుకున్నట్లు తొలిరోజే తేలిపోయింది. నేడు రెండో రోజూ పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అన్నమయ్య జిల్లా రాయచోటిలో నేడు మరోసారి ఉద్రిక్తత నెలకొంది. మదనపల్లి రోడ్డులోని ఓ లాడ్జిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, కర్ణాటక నుంచి వచ్చినవారు, బౌన్సర్లు మకాం వేసినట్లు సమాచారం అందడంతో

- మిగతా3లో



## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ



## న్యాయం కోసం నిలబడండి

- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన
- న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయం కోసం నిలబడాలి
- రాజ్యాంగ విలువలను కాపాడాలని
- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూచన
- వృత్తిలో నిజాయతీగా ఉంటూ, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి

## సమర్థంగా తిప్పికొట్టాలి

- కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయండి
- స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- సోషల్ రీ-ఇంజినీరింగ్ ద్వారా అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించాం
- క్షేత్రస్థాయిలో కూటమి నేతలు మిత్రధర్మం పాటిస్తూ కలుపుకొని వెళ్లాలి
- స్థానిక ఎన్నికల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోంది
- గొడ్డలి పార్టీ చర్యలు, కుట్రలను నిశితంగా గమనిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలి



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024 ఎన్నికల ఫలితాలను మించి ఓట్ల శాతం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలో క్షేత్రస్థాయిలో పర్యటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు అమరావతి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా జనాభా ప్రాతిపదికన అన్ని సామాజిక వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజాభిప్రాయం, పార్టీ కేడర్ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని

- మిగతా3లో



## డబుల్ ఇంజన్‌తోనే దేశాభివృద్ధి

- మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు
- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి
- అమరావతి నిర్మాణం, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు
- మధ్యప్రదేశ్ సీఎంకు తన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందించిన లోకేశ్
- ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం... చంద్రబాబు, పవన్‌తో వేర్వేరుగా భేటీ
- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ
- మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశం



## సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

- సీఆర్పీఎఫ్‌లో లాన్స్ నాయక్, నాయక్ ర్యాంకుల పునరుద్ధరణకు యోచన
- జవాన్ల పదోన్నతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు కీలక ప్రతిపాదన
- దాదాపు 30 ఏళ్ల క్రితం రద్దయిన ర్యాంకులను మళ్లీ తెచ్చేందుకు కసరత్తు
- త్వరలో దళంలో చేరనున్న అగ్నివీరులకు లబ్ధి చేకూర్చే అవకాశం
- దేశవ్యాప్తంగా సైనిక్ సమ్మేళన్ల ద్వారా అభిప్రాయ సేకరణకు ఆదేశం

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం

- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామికే మళ్లీ పగ్గాలు!
- యూపీ, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వంపై స్పష్టత
- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి సారథ్యంలోనే బరిలోకి
- నాయకత్వ మార్పు ఉంటుందన్న ఊహాగానాలకు చెక్ పెట్టిన అధిష్ఠానం
- లోక్‌సభ ఫలితాల తర్వాత యూపీ నాయకత్వంపై ప్రత్యేక దృష్టి
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం



# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## ఖాకీ ల నిఘా నీడలో ఎలక్షన్..!!

**....రెండో రోజు ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు.**

**....మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు భద్రత .**

**...డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా.**

**...అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల అప్రమత్తత.**

**....జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో పటిష్ట భద్రత .**



**ధర్మవరం అక్టోబర్ 17 తెలుగు స్వరం.**

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం, మున్సిపాలిటీల్లో రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని డిఎస్పి జగన్నాథరాజు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులను అదనపు ఎస్పీ, డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం కేంద్రాల్లోకి అనుమతిస్తున్నారు అని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, నామినేషన్ల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు అని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

అన్ని మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది అని తెలిపారు..

# ఓటమి భయంతోనే దాడులు



జగన్ పై మంత్రి సవిత ఫైర్

వివేకా హత్య కేసులో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే...

ఈడీ దాడులతో జగన్ లో భయాందోళనలు

పక్క రాష్ట్రాల గూండాలతో టీడీపీ శ్రేణులపై గొడ్డలి పార్టీ దాడులు

వీధి రౌడీలా పెట్రేగిన ఎంపీ మిథున్ రెడ్డి

గొడ్డలి పార్టీ దౌర్జన్యాలపై ఈసీకి ఫిర్యాదు చేశాం

వైసీపీ పని క్లోజ్

పులివెందుల సహా స్థానిక ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ : మంత్రి సవిత

**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:**

'స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి జగన్, గొడ్డలి పార్టీ నాయకులు దాడులకు తెగబడుతున్నారు. పక్కరాష్ట్రాల నుంచి గూండాలను తీసుకొచ్చి, టీడీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులకు తెగబడుతున్నారు. ఎంపీ మిథున్ రెడ్డి వీధి రౌడీలా వ్యహరించారు. గొడ్డలి పార్టీ నాయకులు ఎన్ని బెదిరింపులకు, దాడులకు పాల్పడినా భయపడేది లేదు... పులివెందుల సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వీప్ చేయబోతున్నాం..' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో విధులు నిర్వర్తిస్తున్నారని స్పష్టం చేశారు. ఒకవైపు ఈడీ దాడులు, మరోవైపు వైఎస్ వివేకా హత్య కేసు వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపుతుండడంతో జగన్ లో ఆందోళన మొదలైందన్నారు. త్వరలో వైసీపీ క్లోజ్ అవ్వడం ఖాయమని మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ప్రారంభమైన మొదటిరోజే గొడ్డలి పార్టీ నాయకులు పెట్రేగిపోయారన్నారు. పక్కరాష్ట్రాల నుంచి గూండాలను తీసుకొచ్చి టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారన్నారు. తిరుపతి, రాయచోటి, పుంగనూరు, ధర్మవరంతో పాటు పలు చోట్ల వైసీపీ కార్యకర్తలు ప్రజలను భయభ్రాంతులకు - మిగతా3లో

## ఇది తాడిపత్రి సైలెన్స్ ప్లీస్..!!

**....రణరంగాన్ని తలపించే తాడిపత్రిలో.. నామినేషన్ల వేళ అనూహ్య నిశ్శబ్దం!**

**....సవాళ్లు లేవు.. ప్రతి సవాళ్లు లేవు.. హడావుడి అసలే లేదు!**

**....పోలీసుల పకడ్బందీ బందోబస్తు ప్రభావమా?లి**

**....తెరవెనుక రాజకీయ వ్యూహాలేనా?లి**




**తాడిపత్రి, అక్టోబర్ 17 (సాయంత్రం):**

ఎన్నికలంటేనే రాజకీయ వేడి.. అందులోనూ తాడిపత్రి రాజకీయాలంటే ప్రత్యేక చర్చ! ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు.. మాటల తూటాలు.. అనుచరుల హడావుడి.. వీధివీధినా రాజకీయ సందడి! గతంలో ఎన్నికల వేళ కనిపించే ఈ వాతావరణానికి భిన్నంగా ప్రస్తుతం తాడిపత్రిలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రశాంతంగా సాగుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

**రణరంగం ఎక్కడ.. ఈ నిశ్శబ్దం ఏమిటి?**

సాధారణంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందంటే చాలు.. తాడిపత్రిలో రాజకీయ సందడి మొదలవుతుంది. ప్రత్యర్థి పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం, భారీ ర్యాలీలు, నినాదాలు, అనుచరుల హడావుడితో ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. అయితే ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సమయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది.

రెండో రోజు కూడా నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి బహిరంగ ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా కొనసాగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. నామినేషన్ కేంద్రానికి వస్తున్న అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించి తిరిగి వెళ్తుండగా, గత ఎన్నికల సమయంలో కనిపించే హడావుడి ఈసారి పెద్దగా కనిపించడం లేదు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగడానికి పోలీసుల పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఒక కారణమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, అవసరమైన చోట్ల పోలీసు పికెటింగ్, ముందస్తు భద్రతా చర్యలు వంటి - మిగతా3లో

## చెయ్యి చెయ్యి కలిపితే... సీట్లు అన్నీ మనవే ..!!

**....పెనుకొండలో మున్సిపల్ ఎన్నికలపై మంత్రి సవితమ్మ సమీక్ష సమావేశం**

**....చైర్మన్‌తో పాటు 23 వార్డుల్లో విజయం సాధించేలా సమష్టిగా పనిచేయాలి:**

**..... పెనుకొండలో స్పష్టం చేసిన... మంత్రి సవితమ్మ**

**.... పాల్గొన్న....నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు.**

**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం.**




పెనుకొండ క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితమ్మ మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతూ, చైర్మన్ స్థానంతో పాటు పెనుకొండ మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో విజయం సాధించే లక్ష్యంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, సోమసెట్టి వెంకటేశ్వర్లు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, నారాయణస్వామి, పెనుకొండ పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ, నాయకులు మరియు కార్యకర్తల బాధ్యతలు, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



# నామినేషన్ల వేడి
# రెండో రోజూ భగ్గుమన్న ఘర్షణలు



-మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం కార్యకర్తలు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దీంతో లాడ్జి పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్సార్సీపీ, తెలుగుదేశం వర్గాలు పరస్పరం ఘర్షణకు దిగారు. ఘర్షణల్లో అక్కడే ఉన్న ఓ కారు ధ్వంసమైంది. పోలీసులు లాడ్జి వద్దకు చేరుకొని వైఎస్సార్సీపీ శ్రేణులు సహా కర్ణాటక వ్యక్తులు, బౌన్సర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద మారణాయుధాలు ఉన్నట్లు గుర్తించారు. రాయచోటిలో నిన్న అల్లర్లు చెలరేగిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. మరోసారి అల్లర్లకు తావివ్వకుండా పెద్ద ఎత్తున భద్రతా బలాగలను మోహరించారు. పెద్ద సంఖ్యలో పోలీసులు పట్టణానికి చేరుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాయచోటిలో ర్యాలీలు, ఆందోళనలను పోలీసులు నిషేధించారు. అదనపు ఎస్పీ వెంకటాద్రి పట్టణంలో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**పులివెందులలో కాల్పులు జరిపిన పోలీసులు**

తెలుగుదేశం, వైఎస్సార్సీపీ వర్గీయుల పరస్పర దాడులతో కడప నగరం సహా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో గందరగోళం నెలకొంది. నామినేషన్ల ప్రక్రియ రెండో రోజున కడప నగరంలోని పలు నామినేషన్ కేంద్రాల వద్ద వైఎస్సార్సీపీ, తెలుగుదేశం దాడులు చేసుకున్నాయి. ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్నారు. పరిస్థితి అదుపుతప్పక ముందే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను ఎక్కడికక్కడ చెదరగొట్టాయి.

అటు రాజంపేటలోనూ టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణులు దాడులకు దిగాయి. పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. కడప జిల్లాలో ఘర్షణల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అంజాద్ బాషాను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులపైకి వైఎస్సార్సీపీ కార్యకర్తలు దూసుకెళ్లడంతో పోలీసులు కాల్పులు జరిపారు. గాలిలోకి ఆరు రౌండ్ల కాల్పులు జరిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలను అదుపు చేసేందుకు పోలీసులు కాల్పులు జరిపారు.

**తిరుపతిలో ఈనాడు రిపోర్టర్‌పై దాడి**

తిరుపతిలో ఈనాడు రిపోర్టర్‌పై తెలుగుదేశం కార్యకర్తలు దాడి చేశారు. తిరుపతి మున్సిపల్ కార్యాలయం సమీపంలో నామినేషన్ సమయంలో ఫోటోలు తీస్తుండగా ఈనాడు రిపోర్టర్ గంగాధర్‌శర్మపై దాడికి పాల్పడ్డారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన సమయంలో ఫోటోలు తీస్తుండగా రిపోర్టర్ ఫోన్ లాక్కొని కొట్టారు. గంగాధర్ శర్మ ఫోన్‌లోని ఫోటోలను టీడీపీ కార్యకర్తలు డిలీట్ చేసి తిరిగి ఇచ్చారు.

**తాడిపత్రిలో భారీగా పోలీసుల మోహరింపు**

నామినేషన్ల దృష్ట్యా అనంతపురం జిల్లా తాడిపత్రిలో భారీగా పోలీసులను మోహరించారు. తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం వద్ద బలగాలు తనిఖీలు చేస్తున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వజ్రవాహనం, బాష్పవాయువు గోళాలను పోలీసులు సిద్ధం చేశారు. తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలుకు టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులకు వేర్వేరుగా గదులు కేటాయించారు.

**అప్రమత్తమైన పోలీసులు**

మరోవైపు నామినేషన్ల తొలిరోజు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలు దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్నికల కోడ్, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున సమస్యాత్మక ప్రాంతాల్లో వైఎస్సార్సీపీ నేతలకు నోటీసులు ఇచ్చారు. పలువురు నేతలను గృహనిర్బంధం చేశారు. కడప జిల్లాలో వైఎస్సార్సీపీ నేతలు అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, అంజాద్‌బాషాకు నోటీసులు అందజేశారు. అల్లర్లు, గొడవలు సృష్టించవద్దని నేతలను పోలీసులు కోరారు. 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు చేయకూడదని నోటీసుల్లో పేర్కొన్నారు. మరో వైపు పల్నాడు జిల్లాలోనూ వైఎస్సార్సీపీ నేతలను గృహనిర్బంధం చేశారు. మాచర్లలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గృహనిర్బంధం చేశారు. నోటీసులు జారీ చేసిన పోలీసులు నామినేషన్ల దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని నరసరావుపేటలో హౌస్ అరెస్ట్ చేశారు.

# ఏపీలో స్థానిక ఎన్నికల పోరు
# రెండో రోజు భారీగా నామినేషన్లు



రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ రెండో రోజు నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. ఇంకా ఒక్కరోజే ఉండటంతో అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ ఛైర్మన్ అభ్యర్థిగా టీడీపీ తరఫున ఎనుముల పుష్ప నామినేషన్ సమర్పించారు. బాపట్ల జిల్లా చీరాల పురపాలక సంఘానికి వార్డు సభ్యుల అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. అయితే ఛైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ రాకపోవడం విశేషం.

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు అనేకమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. స్పీకర్ అయన్నపాత్రుడు సతీమణి పద్మావతి ఛైర్‌పర్సన్ పదవికి ఇప్పటికే నామినేషన్ వేయగా వైఎస్సార్సీపీ నుంచి చింతకాయల సన్యాసిపాత్రుడు సతీమణి మున్సిపల్ మాజీ ఛైర్మన్? అనిత నామినేషన్ దాఖలుకు సిద్ధమవుతున్నారు. మార్కాపురం మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఇవాళ మొత్తం 84 నామినేషన్లు దాఖలయ్యాయి. కూటమి ఛైర్మన్? అభ్యర్థిగా వక్కలగడ్డ మల్లికార్జున్?తో పాటు పలువురు వార్డు సభ్యులుగా నామపత్రాలు దాఖలు చేశారు.

కనిగిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున కేంద్రమాజీ మంత్రి పులివెంకటరెడ్డి మనుమరాలు శాంతిరెడ్డి నామపత్రం దాఖలు చేశారు. అద్దంకి పురపాలక సంఘం ఛైర్మన్?, కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఛైర్మన్? అభ్యర్థిగా కూటమి తరఫున కాకాని అశోక్, వైఎస్సార్సీపీ అభ్యర్థిగా ఉడత్తు సురేశ్?తో పాటు మరో ముగ్గురు నామినేషన్లు సమర్పించారు. అదేవిధంగా 32 వార్డులకు మొత్తం 37 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. వీటిలో వైఎస్సార్సీపీ తరఫున 25, తెలుగుదేశం తరఫున 10, జనసేన తరఫున 2 నామినేషన్లు ఖలైనట్లు సమాచారం.

 చ్రా ాశీఝ్రశ్రీ దీశీఎఎ జుశ్రీవఙ్ఱశీఅం 2026 : మదనపల్లె మున్సిపాలిటీలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. ఇవాళ మొత్తం 90 మంది అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. పుంగనూరు, రాయచోటి పురపాలక సంఘాల్లో జరిగిన ఘటనలను తీవ్రంగా పరిగణించిన పోలీసులు నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఛైర్మన్ అభ్యర్థిగా కూటమి తరఫున గుండ్లపల్లె శ్రీరామ్, వైఎస్సార్సీపీ అభ్యర్థిగా చినబాబు నామినేషన్ వేశారు. పుంగనూరులో రెండో రోజు 59 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ 44, బీజేపీ 3, జనసేన 8, స్వతంత్ర అభ్యర్థులుగా నలుగురు నామపత్రాలు దాఖలు చేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి ఇవాళ 42 మంది వార్డు కౌన్సిలర్?లుగా, ఛైర్మన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున కొడిగంటి శివన్న రఘు నామినేషన్లు దాఖలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో మున్సిపల్ వార్డులు, ఛైర్మన్ నామినేషన్ దాఖలు రెండో రోజు జోరుగా సాగింది. తెలుగుదేశం తరఫున మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పురిడి మంజునాథ్, పలు వార్డులకు టీడీపీ, జనసేన, బీజేపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున సానబోయిన సునీలదేవి నామినేషన్ వేశారు. విజయనగరం మేయర్ పదవికి జనసేన రెబల్ అభ్యర్థి గురాన రాధిక నామినేషన్ వేశారు. కూటమి పార్టీల పొత్తులో భాగంగా విజయనగరం మేయర్ టీడీపీకి కేటాయించారు. ఈ నేపథ్యంలో రాధిక నామినేషన్ రాజకీయంగా చర్చనీయాంశమైంది. విశాఖ జీవీఎంసీ సౌత్ జోనల్ కార్యాలయంలో 36 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

# ఇది తాడిపత్రి సైలెన్స్ ప్లీస్..!!

-మొదటిపేజీ తరువాయి

అంశాలు ఎన్నికల వాతావరణంపై ప్రభావం చూపుతున్నాయనే చర్చ సాగుతోంది.

అయితే ఈ ప్రశాంతతకు పోలీసుల బందోబస్తే ఏకైక కారణమని నిర్ధారించే పరిస్థితి లేదు. ఎన్నికల నిబంధనలు, అధికారుల పర్యవేక్షణ, అభ్యర్థుల వ్యూహాలు కూడా ఇందుకు కారణమై ఉండవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

**తెరవెనుక వ్యూహాల వేగం.. పైకి మాత్రం ప్రశాంతం!**

బహిరంగంగా రాజకీయ హడావుడి కనిపించకపోయినా, అభ్యర్థులు తమదైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపిక, మద్దతుదారుల సమీకరణ, సాధ్యాసాధ్యాలపై చర్చలు, పొత్తులు లేదా రాజీ ప్రయత్నాలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అయితే బెదిరింపులు, కవింపు చర్యలు లేదా ఇతర ఒత్తిళ్లు జరుగుతున్నాయనే ప్రచారానికి సంబంధించి స్వతంత్రంగా నిర్ధారించిన ఆధారాలు అందుబాటులో లేవు. దీంతో ప్రస్తుతం కనిపిస్తున్న ప్రశాంతత వెనుక అసలు రాజకీయ పరిస్థితి ఏమిటన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

**ప్రశాంతత కొనసాగుతుందా? ఉత్కంఠకు తెరపడేదెప్పుడు?**

తాడిపత్రి రాజకీయాల్లో ప్రస్తుతం కనిపిస్తున్న ఈ నిశ్శబ్దం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుందా? నామినేషన్ల చివరి రోజుల్లో రాజకీయ సందడి పెరుగుతుందా? అభ్యర్థుల మధ్య పోటీ ఏ రూపం తీసుకుంటుంది? అన్న ప్రశ్నలు స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

మొత్తానికి, గతంలో ఎన్నికల వేళ రాజకీయ వేడితో వార్తల్లో నిలిచే తాడిపత్రి.. ఈసారి నామినేషన్ల ప్రారంభ దశలో ప్రశాంత వాతావరణంతో చర్చలోకి వచ్చింది. ఈ ప్రశాంతతకు కారణాలేమిటన్నది స్పష్టంగా తెలియాలంటే రానున్న పరిణామాలను నిశితంగా గమనించాల్సిందే.

## ఎన్నికల విధుల నుంచి ప్రత్యేక వర్గాల ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**డీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అధికారులకు వినతి**



**ఓబుల దేవర చెరువు, అక్టోబర్ 18 (తెలుగు స్వరం):** రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నుంచి గర్భిణీ ఉపాధ్యాయినులు, పాలిచ్చే తల్లులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులు, 60 సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా శాఖ నాయకులు కోరారు. ఈ మేరకు డీఆర్వో కొండయ్య, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట సుబ్బయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఏడీ-1 శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్ లాజమ్, జిల్లా సబ్ కమిటీ సభ్యుడు నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎక్కువ సమయం పాటు కొనసాగడంతో పాటు ప్రయాణం, పని ఒత్తిడి, నిరంతర విధి నిర్వహణ వంటివి ఉంటాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో గర్భిణీ ఉపాధ్యాయినులు, పాలిచ్చే తల్లులు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు, వయోభారంతో ఉన్న ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. మానవతా దృక్పథంతో ఆయా వర్గాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, అర్హులైన ఉపాధ్యాయులను గుర్తించి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. అలాగే ఎన్నికల విధులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు మరుసటి రోజు ఓడీ (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని డీటీఎఫ్ నాయకులు కోరారు. ఈ విషయాన్ని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహులు, సోమశేఖర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

- టిడిపి సీనియర్ నాయకుడు జౌలి అల్లాబక్షు
- పార్టీ ఆవిర్భావం నుంచి సేవ చేశా
- మరోసారి అవకాశం ఇవ్వాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి
- టికెట్ దక్కకుంటే సర్పంచ్‌గా బరిలోకి



**ఓబులదేవర చెరువు, అక్టోబర్ 18 (తెలుగు స్వరం):** తెలుగుదేశం పార్టీ కోసం ఆవిర్భావం నుంచి పనిచేస్తూ, పార్టీ అభివృద్ధికి తనవంతు సేవలు అందించానని, ఈ నేపథ్యంలో ఓబులదేవరచెరువు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని టీడీపీ సీనియర్ నాయకుడు జౌళి అల్లాబకాష్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తన రాజకీయ భవిష్యత్తుపై ఆయన చేసిన ప్రకటన మండల రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ తన సేవలను గుర్తించి గతంలో మండల జడ్పీ, జిల్లా జడ్పీ కో-ఆప్షన్ సభ్యత్వం, మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ వంటి పదవులను కల్పించిందని గుర్తుచేశారు. ఆయా పదవుల్లో పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేశానని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో ఓబుళదేవరచెరువు మండల జడ్పీటీసీ స్థానాన్ని బీసీలకు కేటాయించిన నేపథ్యంలో, తనకు వర్తించే రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ముస్లిం మైనారిటీలు గణనీయంగా ఉన్నారని, పార్టీ అభ్యర్థుల ఎంపికలో మైనారిటీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని, పార్టీకి అందించిన సేవలను పరిశీలించి జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఆయన అభ్యర్థించారు. పార్టీ నిర్ణయంపై తన ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూనే, ప్రత్యామ్నాయంగా కొండకమర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా జడ్పీటీసీ టికెట్ కోసం పార్టీ అధిష్ఠానం దృష్టిని ఆకర్షిస్తున్న జౌళి అల్లాబకాష్, తనకు అవకాశం కల్పిస్తే పోటీకి సిద్ధమని ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఓటమి భయంతోనే దాడులు

-మొదటిపేజీ తరువాయి

గురి చేశారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు.

వీధి రౌడీలా ఎంపీ మిధున్ రెడ్డి...

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి ఖాయమని తేలిపోవడంతో వైసీపీ నాయకులు విచక్షణ మరిచిపోయి, దాడులకు తెరతీశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఎంపీ మిథున్ రెడ్డి వీధి రౌడీలా ప్రవర్తిస్తూ...నామినేషన్ కేంద్రంలో టీడీపీ కార్యకర్తలపై దాడులకు దిగారన్నారు. వైసీపీ దౌర్జన్యాలపై తమ నాయకులు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. దాడులకు తెగబడిన వారిపై చర్యలకు చట్టపరంగా ముందకెళ్తామన్నారు. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో విధులు నిర్వర్తిస్తున్నారన్నారని మంత్రి సవిత స్పష్టంచేశారు.

వైసీపీ పని క్లోజ్...

గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు ఎలా వ్యవహరించారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని మంత్రి సవిత తెలిపారు. వారిలా తమ పార్టీ నాయకులు నామినేషన్లు చించలేదని, బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడడం లేదని తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాలన్నది తమ అభిమతమన్నారు. ఒకవైపు ఈడీ వరుస దాడులు, మరోవైపు వైఎస్ వివేకా హత్య కేసులో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని, ప్యాలెస్ పెద్దలు విలవిలలాడుతున్నారని మంత్రి సవిత తెలిపారు. దీంతో ఏం చేయాలో పాలుపోక, జగన్ రెడ్డి రాష్ట్రంలో విధ్వంసాలకు తెరతీశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని చూస్తుంటే. ఆయన మాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ పని ముగిసిందని, త్వరలో ఆ పార్టీ క్లోజ్ అవ్వబోతోందని మంత్రి సవిత తెలిపారు.

'స్థానికం'లో క్లీన్ స్వీప్ చేస్తున్నాం...

అయిదేళ్ల పాలనలో వైసీపీ నాయకులు దోపిడీ, దౌర్జన్యాలతో కాలం గడిపారని, వారికి ఓటు అడిగే హక్కు కూడా లేదని మంత్రి సవిత అన్నారు. పులివెందుల సహా అన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేయబోతున్నాయని ధీమా వ్యక్తంచేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, అభ్యర్థి ఎవరైనా విజయానికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

## సరస్వతి దేవి అలంకరణలో వాసవి అమ్మవారు

**సోమందేపల్లి అక్టోబర్ 17 తెలుగు స్వరం :** మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఆలయంలో ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులు విశేషంగా ఆకట్టుకుంది. ఆలయానికి ఉదయం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పెనుకొండ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కురుబ ప్రమీల నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కురుబ ప్రమీల నామినేషన్ దాఖలు చేశారు. శనివారం పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నగర పంచాయతీ ఎన్నికల్లో భాగంగా వివిధ వార్డుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో పట్టణంలో ఎన్నికల సందడి నెలకొంది.

## పెనుకొండ 21వ వార్డు కౌన్సిలర్ బరిలో రిపోర్టర్ గోపాల్



**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో రిపోర్టర్ గోపాల్ పోటీకి సిద్ధమయ్యారు. 21వ వార్డు నుంచి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా శనివారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన గోపాల్, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టి కౌన్సిలర్‌గా పోటీకి దిగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరుతూ ఆయన బరిలో నిలిచారు.

## పెనుకొండలో వేగం పుంజుకున్న నామినేషన్ల పర్వం

**23 వార్డులకు టీడీపీ నుంచి 16, వైసీపీ నుంచి 17 మంది నామినేషన్లు**

**ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా త్రివేంద్ర నాయుడు నామినేషన్**



**పెనుకొండ అక్టోబర్ తెలుగు స్వరం:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించి శనివారం నామినేషన్ల పర్వం వేగం పుంజుకుంది. ఛైర్‌పర్సన్ పదవికి టీడీపీ అభ్యర్థి త్రివేంద్ర నాయుడు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే, నగర పంచాయతీలోని 23 వార్డులకు సంబంధించి టీడీపీ నుంచి 16 మంది, వైఎస్సార్‌సీపీ నుంచి 17 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ల దాఖలుకు ఆదివారం చివరి రోజు కావడంతో మిగిలిన వార్డుల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని పార్టీల నాయకులు అభ్యర్థులకు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుంటూ చివరి రోజు నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో పెనుకొండలో రాజకీయ సందడి నెలకొంది.మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యాలయం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వివిధ వార్డుల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్లు



**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వైఎస్సార్‌సీపీ తరఫున ముగ్గురు మహిళా అభ్యర్థులు వివిధ వార్డుల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఏ. విమలమ్మ, 15వ వార్డు అభ్యర్థిగా ఎం. చెన్నమ్మ, 20వ వార్డు అభ్యర్థిగా వీ. గాయత్రి తమ నామినేషన్ పత్రాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించారు. నగర పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో పెనుకొండలో రాజకీయ సందడి నెలకొంది. వివిధ వార్డుల్లో అభ్యర్థులు బరిలోకి దిగుతుండటంతో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది.

## పెనుకొండ టీడీపీ ఛైర్మన్ అభ్యర్థిగా త్రివేంద్ర మూర్తి నామినేషన్

పెనుకొండ అభివృద్ధికి కృషి చేస్తా– త్రివేంద్ర మూర్తి





**పెనుకొండ:** పెనుకొండ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా టీడీపీ తరపున త్రివేంద్ర మూర్తి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఛైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రి సవిత ఆధ్వర్యంలో పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ బలహీనపడుతుందని, ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేస్తుందని పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య....



**నంబులపూలకుంట, అక్టోబర్ 17 తెలుగు స్వరం (బ్యూరో)** వ్యక్తి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నంబులపూల కుంట మండల కేంద్రంలోని పాత బ్యాంకు వీధిలో శనివారం సాయంత్రం తెలుగుచూసింది. స్థానికుల వివరాలమేరకు పాత బ్యాంకు వీధిలో నివాసం ఉన్న డ్రైవర్ వెంకట శివ(38) అనే వ్యక్తి తన ఇంటిలో ఉరేసుకొని మృతి చెందాడు .గమనించిన స్థానికులుపోలీసులకు సమాచారం అందించారు. డ్రైవర్ వెంకట శివ మృతి చెందిన విషయం కుటుంబ గొడవల లేక మరో కారణాల అనేవిపోలీస్ దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## పెనుకొండ 10వ వార్డు కౌన్సిలర్ గా బోయ నాగలక్ష్మమ్మ

**పెనుకొండ అభివృద్ధికి కృషి చేస్తా: బోయ నాగలక్ష్మమ్మ**



**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బోయ నాగలక్ష్మమ్మ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు కౌన్సిలర్‌గా సేవ చేసే అవకాశం కల్పిస్తే 10వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఆలదపల్లి పంచాయితీ వైయస్సార్సీపి ఎంపీటీసీ అభ్యర్థిగా ఈర నాగప్ప.




**అమరాపురం అక్టోబర్ 17, తెలుగు స్వరం** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు శ్రీ "వైయస్ జగన్మోహన్ రెడ్డి" ఆదేశాల మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం ఆలద పల్లి పంచాయితీ వైయస్సార్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఈర నాగప్ప ను మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలకప్ప మరియు హలు కూరు కాంత రాజు, వైయస్సార్సీపి ముఖ్య సీనియర్ నాయకుల సూచనల మేరకు ఎంపీటీసీ అభ్యర్థిగా వీరనాగప్పను బరిలో దించినట్లు ఈర నాగప్ప తెలిపారు. ఆలనపల్లి పంచాయితీ ఓటర్లు నన్ను గెలిపించాలని ఆయన మొదటిసారిగా స్థానిక దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం సాగిస్తున్నారు.

## సోమయాజులపల్లి గ్రామంలో వైసీపీకి షాక్..

**టీడీపీలో చేరిన వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు!**

**ఎమ్మెల్యే సమక్షంలో చేరి తెదేపా కండవాలు వేసుకున్న పలువురు...**



**కదిరి, అక్టోబర్ 17 తెలుగు స్వరం (బ్యూరో)** గాండ్లపెంట మండలం సోమయాజులపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కదిరి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. వైసీపీ మాజీ సర్పంచ్, మాజీ రేషన్ డీలర్ శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కాంతమ్మతో పాటు సాలెమ్మ, బి. రవి, శ్రీరాములు, నాగన్న, వేములయ్య, అంజినమ్మ, రామంజులు, గిరిబాబు, చింతలప్ప, వై. శ్రీరాములు, వై. లక్ష్మన్న, జె. ఉతన్న, ఆర్. వెంకటరమణ, నాగరత్నమ్మ, వేమన్న, జయరాములు, గంగులమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కందికుంట వెంకట్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండల తెదేపా కన్వీనర్ గొడ్డువెలుగల ప్రసాద్, తెదేపా సీనియర్ నాయకులు వెంకటరమణరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రామంజులు రెడ్డి, మాజీ ఎంపీపీ గంగరాజు, గ్రామ అధ్యక్షులు రమణ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్ర తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పెనుకొండ ఛైర్మన్‌తో పాటు 23 వార్డుల్లో విజయం సాధించేలా పనిచేయాలి

**మున్సిపల్ ఎన్నికలపై మంత్రి సవిత సమీక్ష**




**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:** రానున్న పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో ఛైర్మన్ స్థానంతో పాటు 23 వార్డుల్లోనూ విజయం సాధించే లక్ష్యంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని రాష్ట్ర మంత్రి సవిత సూచించారు. శనివారం పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలపై పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ఎన్నికల కార్యాచరణను పక్కాగా అమలు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ, ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఛైర్మన్ పదవితో పాటు అన్ని వార్డుల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టి కృషి అవసరమని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, సోమసెట్టి వెంకటేశ్వర్లు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, నారాయణస్వామి, పెనుకొండ పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ, నాయకులు, కార్యకర్తల బాధ్యతలు, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో ఎన్నికలను ఎదుర్కొనే అంశంపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## చంద్రగిరిలో లలితా త్రిపుర సుందరిదేవిగా మహేశ్వరీదేవి దర్శనం



**పెనుకొండ అక్టోబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండ మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి శక్తిపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం మహేశ్వరీదేవి లలితా త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శ్రీగిరి శక్తిపీఠం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.


Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881